# నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఓపెన్ స్కూలింగ్

## తెలుగు (205)

## Telugu (205)

## సెకండరీ స్థాయి

## ట్యూటర్ మార్క్డ్ అసైన్మెంట్ (TMA)

**మార్కులు : 20**

**సూచనలు:**

మీకివ్వబడిన స్వయం అభ్యసన సామాగ్రి -తెలుగువాచకం (205) లో గుర్తించబడిన పాఠ్యాంశాలనుండి ఈ నియోజనాలు (TNA)లో ఆరు ప్రశ్నలు ఇవ్వబడినాయి. మొత్తం 20 మార్కులు. • ప్రతి ప్రశ్నకు ఎదురుగా మార్కులు ఇవ్వబడినాయి. ఏపార్యంశ ఆధారమో గుర్తించబడింది.

• ఇచ్చిన సూచనలమేరకు -అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**I. లఘు ప్రశ్నలు:** **6 మార్కులు**

- ఈ విభాగంలో
- ప్రశ్న 1, 2 మరియు 3 వ ప్రశ్నలు లఘు ప్రశ్నలు.
- ప్రతి ప్రశ్నలో రెండు ప్రశ్నలున్నాయి. ఒక్క ప్రశ్నను ఎంపిక చేసుకుని తప్పనిసరిగా రాయాలి.
- ఈ ప్రశ్నలకు జవాబు 40-60 పదాలలో పూర్తి చేయాలి. . ఒక్కో ప్రశ్నకు 2 మార్కులు.
- మొత్తం 2+2+2= 6 మార్కులు.

2మార్కులు

1 (అ) ఆధునిక యుగకవులలో జాషువా విలక్షణ శైలి కలిగిన వారు. అని ఎందుకంటారో తెల్పండి.

(లేక)

(ఆ) భాష ఎందుకు తెలియజేస్తూ, రాయడం గురించి తెలపండి .

2మార్కులు

2 (అ) ఎన్నికల భాగోతం పాఠం ఆధారంగా ఓటరు ఎలా ఉండాలనుకుంటున్నారో తెలియజేయండి.

(లేక)

(ఆ) శివతాండవం గేయరచయిత పుట్టపర్తి నారాయణాచార్యుల గురించి తెలియచేయండి.

Unnati Educations
9899436384, 9654279279

2మార్కులు

3 (అ) ఆధునిక రంగంలో పేరెన్నిక గన్న స్త్రీల గురించి మీకు తెల్సింది లేదా సేకరించి రాయండి

(లేక)

(ఆ) వజ్రాల రాశికన్నా కూడా ఎంతో విలువైనవాడు 'గాంధీ' అన్న కవి భావనను సమర్థిస్తూ, ఖద్దరుతో గాంధీజీ కలిగించిన సంచనలాన్ని పేర్కొనండి.

**II దీర్ఘప్రశ్నలు :** **8 మార్కులు**

- ఈ విభాగంలో
- ప్రశ్న 4 మరియు ప్రశ్న 5 దీర్ఘప్రశ్నలు .
- ప్రతి ప్రశ్నలో రెండు ప్రశ్నలుంటాయి. అందులో అభ్యాసకుడు. ఒక్కప్రశ్నను ఎంపిక చేసుకుని తప్పని సరిగా రాయాలి. ఈ జవాబు 100-150 పదాలలో పూర్తిచేయాలి.
- ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు. మొత్తం 4+4 = 8 మార్కులు.

4 మార్కులు

4 (అ) దేశ భక్తి గేయపాఠం ఆధారంగా రాయప్రోలు సుబ్బారావు, గురజాడ అప్పారావు గార్లు దేశభక్తిని ఎలా ప్రకటించాలని తెలిపారో వివరించండి.

(లేక)

(ఆ) శాస్త్ర దృష్టి అంటే ఏమిటి? మానవుడిపై శాస్త్ర దృష్టి ప్రభావం ఏమిటి వివరిస్తూ, నిత్యచివితంలో శాస్త్ర దృష్టి ఆవశ్యకతను తెలియజేయండి.

4 మార్కులు

5 (అ) 'కొంగ- ఎండ్రి' కథ ఆధారంగా చిన్నయసూరి వంచకులను వంచనతో జయించాలనే నీతిని ఎలా చెప్పాడో - కథను మీ మాటల్లో రాయండి.

(లేక)

(ఆ)బారిష్టరు పార్వతీశం మనదేశ పరిస్థితులను ఏవిధంగా బాగుపరచాలని అనుకున్నారో తెలుపుతూ, పార్వతీశం వ్యక్తిత్వాన్ని క్లుప్తంగా రాయండి.

Unnati Educations
9899436384, 9654279279

**III ప్రాజెక్టుపని :** **6 మార్కులు**

- ఈ విభాగంలో
- ఇవ్వబడిన రెండు ప్రాజెక్టుల్లో ఒకదాన్ని ఎంపిక చేసుకుని పూర్తిచేయండి.
- ఈ ప్రాజెక్టుకు 6 మార్కులు ఇవ్వబడినాయి. అభ్యాసకులు 500 పదాల్లో సమాధానం రాయాలి.

6 (అ) పర్యావరణ పరిరక్షణ భావనను తెలియజేస్తూ, వివిధ పర్యావరణ సమస్యలను, పర్యావరణ కలిషిత రకాలను తెలపండి. పర్యావరణ రక్షణలో ప్రభుత్వం మరియు పౌరుల పాత్రను వివరించండి.

(లేక)

(ఆ) మీరు చదివిన లేక మీకు తెలిసిన దేశభక్తి గేయాలను రాసిన కవుల పేర్లను సేకరించి, వారి పరిచయాన్ని, రచనలను, వారి సేవలను ఇవ్వబడిన జాబితాలో రాయండి. మరియు క్రోడీకరిస్తూ మీ భావనను తెలియజేయండి.

| క్ర. సంఖ్య | దేశభక్తి గేయరచయిత పేరు | పుట్టిన కాలం | ప్రాంతం | తల్లిదండ్రులు | వ్రాసిన పుస్తకాలు | పాల్గొన్న ఉద్యమాలు సేవలు | ప్రశస్తి /బిరుదు |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |
| | | | | | | | |

Unnati Educations
9899436384, 9654279279